నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence

nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

13 మార్చి 2024

పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# కొలువుల బోగీ..

## రైల్వేలో 9,144 ఖాళీలు

### ఆర్ఆర్‌బీ సికింద్రాబాద్‌లో 744 పోస్టులు



**డిగ్రీ/ పదోతరగతి, ఐటీఐ ఉత్తీర్ణులయ్యారా? భద్రమైన ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారా? అయితే ఈ ప్రకటన మీ కోసమే.. ఆకర్షణీయమైన జీతం పొందే సెంట్రల్ గవర్నమెంట్ జాబ్స్‌కు ఆర్ఆర్‌బీ ప్రకటన విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రీజియన్లలో ఖాళీగా ఉన్న సుమారు తొమ్మిది వేలకు పైగా ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...**

- మొత్తం ఖాళీలు: 9,144
- పోస్టులు: గ్రేడ్-1 టెక్నీషియన్ సిగ్నల్-1092, గ్రేడ్-3 టెక్నీషియన్-8052 ఖాళీలు ఉన్నాయి.
- పేస్కేల్: గ్రేడ్-1 టెక్నీషియన్ లెవల్-5తో ప్రారంభ వేతనం రూ.29,200/-
- గ్రేడ్-3 టెక్నీషియన్ పోస్టులకు లెవల్-2తో ప్రారంభ వేతనం రూ.19,900/-

**ఎవరు అర్హులు?**

- గ్రేడ్-1 టెక్నీషియన్ సిగ్నల్ పోస్టులకు- బీఎస్సీ, బీఈ/ బీటెక్ లేదా డిప్లొమాలో ఫిజిక్స్/ఎలక్ట్రానిక్స్ లేదా సీఎస్/ఐటీ లేదా ఇన్‌స్ట్రుమెంటేషన్ ఉత్తీర్ణులై ఉండాలి
- **వయస్సు:** 2024, జూలై 1 నాటికి 18-36 ఏండ్ల మధ్య ఉండాలి.
- గ్రేడ్-3 టెక్నీషియన్ పోస్టులకు- మెట్రిక్యులేషన్/పదోతరగతి, ఐటీఐ (ఎలక్ట్రీషియన్/వైర్‌మ్యాన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, మెకానిక్ పవర్ ఎలక్ట్రానిక్స్, మెకానిక్, ఫిట్టర్, వెల్డర్, పెయింటర్ జనరల్, మెషినిస్ట్, కార్పెంటర్, ఆపరేటర్ అడ్వాన్స్‌డ్ మెషిన్ టూల్, మెకానిక్, మెకానిక్ మెకట్రానిక్స్, మెకానిక్ డీజిల్, మెకానిక్ (మోటార్ వెహికిల్), టర్నర్ గ్యాస్ కట్టర్, హీట్ ట్రీటర్ తదితరాలు లేదా ఇంటర్‌లో ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2024, జూలై 1 నాటికి 18- 33 ఏండ్ల మధ్య ఉండాలి.

**నోట్:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా కేటగిరీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**ఎంపిక విధానం**

- రాతపరీక్ష (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), సర్టిఫికెట్ల పరిశీలన, వైద్య పరీక్షల ద్వారా

**సీబీటీ**

- రెండు పోస్టులకు వేర్వేరుగా పరీక్షను నిర్వహిస్తారు
- పరీక్ష కాలవ్యవధి 90 నిమిషాలు, 100 ప్రశ్నలు ఇస్తారు
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 1/3 మార్కులు కోత విధిస్తారు
- గ్రేడ్-1 టెక్నీషియన్ పోస్టులకు నిర్వహించే పరీక్షలో జనరల్ అవేర్‌నెస్-10, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్-15, బేసిక్ కంప్యూటర్స్ అండ్ అప్లికేషన్స్-20, మ్యాథమెటిక్స్- 20, బేసిక్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్- 35 మార్కులకు ప్రశ్నలు ఇస్తారు.
- గ్రేడ్-3 టెక్నీషియన్ పోస్టుల్లో మ్యాథ్స్-25, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్-25, జనరల్ సైన్స్-40, జనరల్ అవేర్‌నెస్-10 మార్కులకు ప్రశ్నలు ఇస్తారు.
- 90 నిమిషాలు- 100 ప్రశ్నలు

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఏప్రిల్ 8
**వెబ్‌సైట్:** https://indianrailways.gov.in

### ఆర్ఆర్‌బీ రీజియన్ల వారీగా...

| | | |
|---|---|---|
| సికింద్రాబాద్-744 | చెన్నై-833 | పట్నా-221 |
| అహ్మదాబాద్-761 | గువాహటి-624 | ప్రయాగ్‌రాజ్-338 |
| అజ్మీర్-522 | జమ్ము అండ్ శ్రీనగర్-291 | రాంచీ-350 |
| బెంగళూరు-142 | కోల్‌కతా-506 | సిలిగురి-83 |
| భోపాల్-452 | మాల్దా- 275 | తిరువనంతపురం-278 |
| బిలాస్‌పూర్-861 | ముంబై-1284 | గోరఖ్‌పూర్-205 |
| చండీగఢ్-111 | ముజఫర్‌పూర్-113 | భువనేశ్వర్-150 |

కేశవపంతుల వేంకటేశ్వర శర్మ